ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
బుధవారం 27-05-2026 పేజీలు : 16

### ఉపాధి హామీ పనుల్లో
# విషాదం

- ట్రాక్టర్ టైర్ల కింద పడి డ్రైవర్ మృతి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.పది వేలు అందించిన
- మహబూబ్ అలీ, ఎంపీడీవో, నంగునూరు
- ప్రమాద విషయం తెలిసిన వెంటనే రాజగోపాలపేట ఎస్సై వివేక్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

16 పేజీలో...

## ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ని ఉద్యోగం నుండి తొలగించలేదు

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 26 జగిత్యాలలో రైతుల పక్షాన ప్రశ్నించిన అశోక్ అనే డ్రైవర్ ని తొలగించారని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఉద్యోగం నుండి తొలిగించలేదని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
అతను కేవలం ఆర్టీసీ హైర్ (కిరాయి)బస్సు డ్రైవర్ అని ఆర్టీసీ ఉద్యోగి కాదన్నారు.
అయినప్పటికే అతన్ని ఉద్యోగం నుండి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించామని,అశోక్ రైతుల పక్షాన మాట్లాడారు ,అది స్వాగతిస్తున్నామని తెలిపారు.కేంద్రం ధాన్యం కొనుగోలులో



నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది అ ం ు ు న వ ్ప టి కీ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ అంశాన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయవద్దని కోరారు.

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో
# ముగిసిన సమీక్ష

సమీక్షలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన సీఎం
సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...
రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతీ నెలా మొదటి తారీఖునే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలి
ఐఏఎస్ అధికారులకు నెల నెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా అలాగే జీతాలు అందాలి
సిబ్బంది జీతాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతీ నెలా రూ.50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం.
ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలి సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా ఊరుకునేది లేదు
స్వంత ఆదాయంపై గ్రామపంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు అంగీకారం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70(3) ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ స్వంత ఆదాయాన్ని (ాషఅ ాశీబతీఛవ =వజవఅబవ) ట్రెజరీ ఖాతాలో



కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని ఆదేశం పెన్షన్ల పంపిణీ విధానంపై కీలక ఆదేశాలిచ్చిన సీఎం
పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత విధానాన్ని మార్చి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ఆదేశించిన సీఎం
అర్హులకే పెన్షన్లు అందేలా చూడాలి ఓటర్ ఐడీ, ఆధార్, ాజుజుజుబ్రూజ డేటా ఆధారంగా పెన్షన్లను స్ట్రీమ్ లైన్ చేయాలి కొత్తగా అందించే పెన్షన్లలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

### గంజాయి నియంత్రణ, శాంతిభద్రతలపై
# ప్రత్యేక దృష్టి

### -సీపీ అంబర్ కిషోర్ ఝా




7 పేజీలో...

### వాహనదారులు నిబంధనలు పాటించకుంటే
# కఠిన చర్యలు - సిపి సుమతి

విజన్ ఆంధ్ర(26)హైదరాబాద్ : అక్రమ పార్కింగ్ రాంగ్, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు కమిషనరేట్ పరిధిలో అక్రమ పార్కింగ్, రాంగ్ పార్కింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు, ఈడ్రైవ్‌ను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్ మల్కాజిగిరి పర్యవేక్షణలో అన్ని ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని, ఈప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 6,336 కేసులు నమోదు చేయగా జరిమానా విధించారు, నో పార్కింగ్ జోన్లు, ప్రధాన రహదారులు, జంక్షన్లు మరియు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా నిలిపిన వాహనాలపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, తప్పుగా పార్క్ చేసిన వాహనాల వల్ల ప్రయాణికులు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటు ట్రాఫిక్ రద్దీ మరియు భద్రతా సమస్యలు ఏర్పడినట్లు అధికారులు తెలిపారు, ఈనేపథ్యంలో అడ్డంకిగా ఉన్న వాహనాలను తొలగించడం సహా అవసరమైన చర్యలు రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై, జంక్షన్ల వద్ద, బస్ స్టాప్‌ల సమీపంలో, వాణిజ్య సముదాయాల వద్ద మరియు నో పార్కింగ్



ప్రాంతాల్లో వాహనాలు నిలిపి వేయడం వల్ల రహదారి విస్తీర్ణం తగ్గి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని పోలీసులు ేప ర్కొ న్నా ర ు , వాహనదారులు తమ వాహనాలను కేవలం అనుమతించిన పార్కింగ్ స్థలాల్లోనే పార్క్ చేయాలని, వాహనాలు మరియు పాదచారుల రాక పోకలకు అంతరాయం కలిగించ వద్దని మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు సూచించారు, రోడ్డు క్రమ శిక్షణను పాటింప జేసేందుకు మరియు ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే

# రూ. 261 కోట్లు విడుదల

### భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ తాండ్ర మల్లేష్



మల్హర్, మే 25 విజన్ ఆంధ్ర :రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో తాడిచర్ల ఓపెన్ కాస్ట్ డేంజర్ జోన్ భూనిర్వాసితుల పరిహారం కోసం రూ. 261 కోట్ల నిధులు విడుదలయ్యాయని భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకుడు తాండ్ర మల్లేష్ తెలిపారు. ఈ నిధులు కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ఖాతాలో జమయ్యాయని, నేడు మంగళవారం ఈ నిధులను చెక్కు ద్వారా భూపాలపల్లి కలెక్టర్ ఖాతాకు బదిలీ అవుతాయని పేర్కొన్నారు. ఈ నిధులతో డేంజర్ జోన్ ప్రజల కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తాడిచర్ల నిర్వాసితుల పక్షాన నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి మే 26(విజన్ ఆంధ్ర): విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

### - నాగర్‌గూడ గ్రామానికి చెందిన 150 మందికి పైగా యువత కమలం గూటికి



చేవెళ్ల, మే 26 (విజన్ ఆంధ్ర): దేశ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం ప్రధాని నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్దఎత్తున పార్టీలో చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం చేవెళ్లలోని బీజేపీ కార్యాలయంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం సమక్షంలో షాబాద్ మండలం నాగర్‌గూడ గ్రామానికి చెందిన యువకులు తాళ్ల నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా యువతకు పార్టీ కండువాలు కప్పి నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రానున్న రోజుల్లో చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ మరింత బలపడుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో విట్టల్ గౌడ్, విజయ్ గౌడ్, వడ్ల మాధవాచారి, సతీష్, ప్రమోద్, వంశీ, శ్రీనివాస్, ఆనంద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగాదేవిపాడులో ఘనంగా (ఎస్.హెచ్.జి ) గ్రామ సంఘ భవన శంకుస్థాపన



పెనుబల్లి, మే 26: విజన్ ఆంధ్ర : పెనుపల్లి మండలం గంగాదేవిపాడుగ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆదేశానుసారం భూమి పూజ చేసిన సర్పంచ్ మాలోతు రాధాకృష్ణ.

?రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని, సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామ పంచాయతీలో స్వయం సహాయక బృందాల ( ఎస్ హెచ్ జి ) గ్రామ సంఘ మహిళా సంఘ భవన నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన జరిగింది.

?హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి , మరియు మన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రాష్ట్రవ్యాప్తంగా 8,000 స్వయం సహాయక బృందాల భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని,

?రాష్ట్రస్థాయి కార్యక్రమానికి అనుగుణంగా గంగాదేవిపాడు గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ శ్రీ మాలోతు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన (భూమి పూజ) చేశారు.

??ఈ సందర్భంగా సర్పంచ్ మాలోతు రాధాకృష్ణ మాట్లాడుతూ, మహిళా సాధికారత, స్వయం సహాయక బృందాల బలోపేతం, మహిళల సమగ్ర సామాజిక ఆర్థికాభివృద్ధి పట్ల ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మరియు వారి సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే రాగమయి దయానంద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

??ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ (జె ఇ ) రమేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు , కనగాల సాంభశివరావు. కనగాల సురేష్ ,మూడ్ సోమ్లా . తేజావత్ మంజి .ఇస్లావత్ రాములు గారు మాలోతు హతీరంగారు పెనుబల్లి మండల సమాఖ్యఅధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,వార్డ్ మెంబర్లు,స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అంగన్వాడీ టీచర్స్,(ఏ ఎన్ ఎం )లు,ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవుడికీ కులం కట్టే దుస్థితి...

## గుంజల్ పహాడ్‌లో దళితుల అవమానం.!

### ఒకే గ్రామంలో రెండు శివాలయాలు... ఇది అభివృద్ధి తెలంగాణా? లేక మనువాద రాజ్యమా?

### - బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్



షాద్ నగర్, విజన్ ఆంధ్రా మే 26 : రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ మండలం గుంజల్ పహాడ్ గ్రామంలో వెలుగులోకి వచ్చిన ఘటన సమాజాన్ని కలచివేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా... రాజ్యాంగం సమానత్వం హామీ ఇచ్చినా...ఇంకా దళితులు దేవాలయ ప్రవేశం, ఆచారాలు, సంప్రదాయాల పేరుతో అవమానాలు ఎదుర్కోవాల్సి రావడం దారుణమని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. గ్రామంలోని దళితులు, ఇతర కులాల ప్రజలు కలిసి నిర్మించిన శివాలయాన్ని అగ్రకులాల కొంతమంది వ్యక్తులు దళితులు వచ్చే ఆలయానికి మేమెందుకు వెళ్లాలి ? అనే కుల వివక్ష భావంతో తిరస్కరించడం ఉద్రిక్తతలకు దారితీసింది. అదే గ్రామంలో మరో శివాలయం నిర్మించడం ద్వారా కుల చిచ్చుకు తెరలేపారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితుల సహకారంతో నిర్మించిన ఆలయాన్ని అంగీకరించకుండా, అగ్రకులాల ఇళ్ల మధ్య మరో ఆలయం నిర్మించడం కేవలం మతపరమైన అంశం కాదని...ఇది రాజ్యాంగ విరుద్ధమైన కుల వివక్షతకు బహిరంగ నిదర్శనమని గ్రామ దళిత యువత ప్రశ్నిస్తోంది. దేవుడికీ కులం అంటగడతారా..? దళితవాడలో శివాలయం ఉంటే తప్పేంటి..? అంటూ వారు నిలదీస్తున్నారు. ఇంకా బొడ్రాయి బోనాల సమయంలో కూడా దళితులు బోనాలు చేస్తే ఇతర కులాలు బోనాలు చేయొద్దని ప్రచారం జరగడం పరిస్థితి ఎంత దిగజారిందో చూపిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. హిందూ సమాజ ఐక్యత పేరుతో మాటలు చెప్పే నాయకులు,గ్రామ స్థాయిలో జరుగుతున్న ఈ వివక్షపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. రాత్రివేళల్లో రహస్యంగా శివలింగం ప్రతిష్టించేందుకు ప్రయత్నించడం, ప్రశ్నించిన దళితులను అవమానించడం, తర్వాత అదే తప్పును దళితులపై నెట్టే ప్రయత్నాలు జరగడం మరింత ఉద్రిక్తతకు దారితీసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది రాజకీయ నాయకులు, మీడియా వ్యక్తులను తీసుకొచ్చి అసలు సమస్యను మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. గుంజల్ పహాడ్ గ్రామాన్ని వెంటనే జిల్లా కలెక్టర్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సందర్శించి, గ్రామంలో నెలకొన్న కుల ఉద్రిక్తతలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా దళితులకు రక్షణ లేకపోతే సామాజిక న్యాయం ఎక్కడ..? రాజ్యాంగ విలువలు ఎక్కడ..? అంటూ ఆయన ప్రశ్నించారు. గ్రామంలో కుల విద్వేషాలను రెచ్చగొడుతూ, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న వివక్షను కేవలం గ్రామ సమస్యగా చూడొద్దని,ఇది సమాజ మనస్తత్వానికి అద్దం పడుతున్న ప్రమాదకర పరిణామమని ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధిత దళితులకు న్యాయం చేయాలని, గ్రామంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పాలని డిమాండ్లు చేశారు.ఋా

## కిశోర బాలికలచే ప్రతిజ్ఞ



భువనగిరి మే26(విజన్ ఆంధ్ర): భువనగిరి మండలం చందుపట్ల గ్రామపంచాయతీ భవనంలో బాల్య వివాహాలపై కిశోర బాలికలచే అంగన్వాడీ టీచర్ భాగ్య ప్రతిజ్ఞ చేయించినారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని, అప్పటివరకు చదువులు కొనసాగించాలని ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల గ్రామానికి చెందిన కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పాపన్నపేట, విజన్ ఆంధ్ర, మే26 మండల కేంద్రం పాపన్నపేటలో సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు. రూ. 10 లక్షల నిధులతో బ్రహ్మణకుంట సమీపన పాతూరు ముత్యాల పోచమ్మ ఆలయం నుండి నాగులమ్మ గుడి వరకు ఈ రోడ్డు రూపుదిద్దుకొనుంది. పాపన్నపేటలో బుధవారం సంత సందర్భంగా ఈ రోడ్డు పై వాహనదారుల రాకపోకలు అధికంగా కొనసాగుతాయి. పంచాయతీ కార్యదర్శి నయీమ్, నాయకులు, వార్డు సభ్యులు..రాములు, కిష్టయ్య, సత్యగౌడ్, ఖలీమ్, శివయ్య, ప్రసాద్, శ్రీను, చోటు, వినేష్ గౌడ్,శ్రీశైలం,వెంకన్న,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ కు భయపడుతున్న నరేంద్ర మోడీ

### -ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు

భువనగిరి మే 26(విజన్ ఆంధ్ర): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దిక్కుమాలిన విదేశాంగ విధానం వల్ల, యుద్ధం ప్రభావం వల్ల, ముడి చమురు ధరల పెరుగుదల ప్రభావం భారతదేశంపై విపరీతంగా ఉందని, డీజిల్, పెట్రోల్ రేట్లు దశలవారీగా పెంచుకుంటూ పోవడం వలన నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు పెను భారంగా మారిందని ఆయన అన్నారు. అంతేకాకుండా దేశ చరిత్రలో రూపాయి విలువ అత్యంత కిందికి దిగజారిపోయిందని, దీనివల్ల దేశంలో విపరీతమైన నిరుద్యోగం పెరిగిందని, యువత ఆగ్రహంతో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద పోకడలకు సామంతునిగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంప్ కు బెదింపులకు భయపడి, రష్యా అతి చౌక ధరలకు ముడి చమురు ఇస్తామని చెప్పినప్పటికీ రష్యా నుండి ఎలాంటి ఉత్పత్తులను కొనవద్దని ట్రంప్ బెదిరింపులకు భయపడ్డ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక ధరల భారాలను దేశ ప్రజలపై వేస్తుందని అన్నారు. అమెరికా కను సన్నలలో నడిచే ఆదానీ అంబానీ వ్యాపారాల మనుగడ కోసం ,ఆదానీ అంబానీల కంపెనీల లాభాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులకు భయపడుతుందని, కొంతమంది కార్పొరేట్ శక్తుల లబ్ధి కోసం కోట్లాదిమంది దేశ ప్రజల ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతుందని అన్నారు ,వెంటనే పెట్రోల్ డీజిల్ పై ఉన్న సుంకాలను తగ్గించి డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ,అలా కాకుండా ఎన్నికల ముందు ధరల ఊసు ఎత్తకుండా ఎన్నికల తర్వాత ప్రజల నడ్డి విరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



## కొండగట్టు అంజన్న ఆలయంలో

# ఈ నెల 29న వివిధ వస్తువుల బహిరంగ వేలం

మల్యాల, మే 25 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 29-05-2026 (శుక్రవారం) రోజున వివిధ రకాల సామగ్రిని సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా భక్తులు, దీక్షా స్వాములు సమర్పించిన బెల్లం, కొబ్బరికాయలు, ఎండు కుడుకలు, మాలలను ఆ రోజు మధ్యాహ్నం 1:00 గంటకు ఆలయ ప్రాంగణంలో వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనదలచిన టెండర్ దారులు మే 26 నుండి 28వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు దేవస్థాన కార్యాలయంలో షెడ్యూల్ ఫారాలు కొనుగోలు చేయాలని సూచించారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూళ్లను మే 29వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్వీకరించి, అదే రోజు మధ్యాహ్నం 1:00 గంటకు టెండర్ దారుల సమక్షంలో తెరుస్తామన్నారు.
?టెండర్ దారులు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్ లేదా గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు, నిర్దేశిత ధరావత్తు సొమ్మును నగదు రూపంలో గానీ, "కార్యనిర్వహణాధికారి, శ్రీ అంజనేయస్వామి దేవస్థానము, కొండగట్టు" పేరిట జాతీయ బ్యాంకులో తీసిన డీడీ రూపంలో గానీ సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బెల్లం, కొబ్బరికాయలు, ఎండు కుడుకల ధరావత్తు సొమ్ము రూ. 20,000/- గా, మాలల ధరావత్తు సొమ్ము రూ. 50,000/- గా నిర్ణయించామని, అన్నింటికీ షెడ్యూల్ ధర రూ. 560/- గా ఉంటుందని తెలిపారు. సీల్డ్ టెండర్, బహిరంగ వేలంలో దేనిలో ఎక్కువ పాట వస్తే దానికే మొగ్గు చూపుతామని, హెచ్చు పాటదారుడు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని ఈఓ వివరించారు. ఇతర వివరాల కోసం 8333800721, 9490977207 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని కోరారు.

# అంజన్న సన్నిధికి పోటెత్తిన భక్తజనం



మల్యాల, మే 26 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తుల జనసందోహంతో కిక్కిరిసిపోయింది. మంగళవారం పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి సైతం భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో కొండగట్టు గిరులన్నీ హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి.
?తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ పవిత్ర కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. గంటల తరబడి లైన్లలో వేచి ఉండి అంజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని దర్శించుకుని కర్పూర హారతులు ఇచ్చారు. ఒక్క రోజే సుమారు 20 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు కొండపై గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా క్రమబద్ధీకరించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, అరుణ్, అనిల్, లక్ష్మణ్ ప్రసాద్‌లు భక్తులకు అంతరాలయ దర్శనాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.
భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్–డీజిల్ ధరలపై కాంగ్రెస్ ఫైర్

- **ధరలు తగ్గించే వరకు ఉద్యమం కొనసాగిస్తాం**
- **ఆర్డీఓ కార్యాలయం ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు**



విజన్ ఆంధ్రా,షాద్‌నగర్, మే 26 : పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపబోదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. పెరిగిన ఇంధన ధరలను నిరసిస్తూ మంగళవారం షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో సరితకు వినతిపత్రం సమర్పించారు. ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కాంగ్రెస్ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘునాయక్, మండల నాయకులు పురుషోత్తం రెడ్డి, అన్నాగల్ల రమేష్, జాకారం చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, జాండగూడెం సుదర్శన్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. రఘునాయక్ మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రైతుల సమస్యలు, ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం విఫలమైందని విమర్శించారు.
మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ నేత పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతోందని మండిపడ్డారు. భవిష్యత్తులో ప్రజలే బీజేపీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.
మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోమని చెప్పిన ప్రధాని నరేంద్రమోదీ మాట తప్పారని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.
ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురోహితులు వివాహ ధ్రువీకరణ వయసు చూడాలి -సర్పంచ్ కంకల లలిత



భువనగిరి మే 26(విజన్ ఆంధ్ర): భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో 99 వ ప్రణాళిక లో భాగంగా గ్రామ సర్పంచ్ గంగల లలిత మాట్లాడుతూ గ్రామంలో ని పురుషులకు 21 ఉండాలని స్త్రీలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహ ము చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 99 ప్రణాళికలో భాగంగా బాలవివాహాలు నిర్మూలించడానికి గ్రామబాలల రక్షణాకమిటి ఆధ్వర్యంలో గ్రామంలోఉన్న వివాహం నిర్వహించే పురోహితులు టెంట్ హౌస్ వాళ్ళను పిలిచి ,18,21 సంవత్సరాలు వయసు ధ్రువీకరన చూసి ముహూర్తాలు పెట్టాలని. పురోహితులకు టెంట్ హౌస్ వారికీ అవగాహన కల్పిస్తూ ,వయసు తక్కువఉన్నట్లు ఐతే టెంట్ వేయద్దు అని ,ముహూర్తం పెట్టకుండా 1098 కి ఫోన్ చేయమని అవగాహన కల్పించటం వారితో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ బాలల రక్షణ కమిటీ చైర్మన్ సర్పంచ్ కంకల లలిత ,పురోహితులు హరి కీర్తి ఉదయ్ కిరణ్, టెంట్ హౌస్ యజమాని భాస్కర్ గౌడ్, ఆరోగ్య సిబ్బంది సునీత, శోభ, అంగన్వాడి ఉపాధ్యాయులు భాగ్యమ్మ ,లక్ష్మి కమిటీ సభ్యులు ,తల్లులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతుండ్లలో పెన్షన్ దరఖాస్తుల స్వీకరించిన సర్పంచ్ గడ్డం క్రాంతి

మల్హర్, మే26 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చిన్నతుండ్ల గ్రామ పంచాయతీలో నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం క్రాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు మరియు వికలాంగులు ఎవరూ నష్టపోకుండా ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బెల్లి లలితక్క త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి మే 26(విజన్ ఆంధ్ర): భువనగిరి పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా అమరవీరుల స్థూపం వద్ద స్వర్గీయ గాన కోకిల బెల్లి లలితక్క కు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాళు లర్పించినారు. అనంతరం లలితక్క విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క తన గానంతో ప్రజల్లో చైతన్యం నింపి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆమె పాటలు ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించాయని, తెలంగాణ సాధనలో ఆమె చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. భావితరాలకు ఆమె సేవలను గుర్తుచేసే విధంగా ఈ విగ్రహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ , మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -- రవికుమార్ , వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల -- వెంకటేశ్వర్లు , భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, విగ్రహ స్థాపక కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే గారిపై చేసినా ఆరోపణలు ఖండించిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు

తల్లాడ మండలం మే 26: విజన్ ఆంధ్ర తల్లాడ మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ నివాసంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జీఎన్ఆర్ గార్డెన్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాపా సుధాకర్ మరియు కొంతమంది నాయకులు ఎమ్మెల్యే గారిపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నా రని ఒంటెద్దు పోకడలు పోతున్నారని పాత కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్నారని చేసిన ఆరోపణలను మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ ముక్తకంఠంతో ఖండించారు ఎమ్మెల్యే గారు ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గం లో పాత కాంగ్రెస్ కార్యకర్తలని గుర్తించి వారికి పదవులు ఇచ్చి వారికి తగిన గౌరవం ఇస్తున్నారని ఆ విధంగా పాత కాంగ్రెస్ నాయకులను గుర్తించిన ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకున్నారని మండల నాయకులు అన్నారు అదేవిధంగా ఇప్పటివరకు ఇచ్చిన పదవులన్నీ కూడా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వడం జరిగిందని నాయకుల పేర్కొన్నారు ఇకముందు భవిష్యత్తులో ఇచ్చే పదవులు అయినా



నామినేటెడ్ పోస్టులేనా ఎమ్మెల్యే గారు తీసుకునే నిర్ణయాలకు తామందరం కట్టుబడి ఉంటామని ఈ సమావేశంలో పాల్గొన్న 18 మంది సర్పంచులు ఉప సర్పంచులు మండల ముఖ్య నాయకులందరూ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అనేవి లేకుండా అందరినీ కలుపుకొని రాబోయే కాలంలో ఐక్యతగా కొనసాగాలని మండల నాయకులందరూ సూచించారు ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం గ్రామ సర్పంచ్లు ఉప సర్పంచ్లు గ్రామం ముఖ్య కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఉపసర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా యాత్రను తెలంగాణలో కాదు ఢిల్లీలో నిర్వహించండి

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి మే 26(విజన్ ఆంధ్ర): బిజెపి నాయకులు రైతు భరోసా యాత్రను తెలంగాణలో కాదని ఢిల్లీలో చేయాలని హితవు పలికినారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు అంశంపై బీజేపీ రైతుల్లో అపోహలు సృష్టిస్తూ గందరగోళ పరిస్థితులు కల్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాజకీయ లబ్ది కోసమే బీజేపీ భరోసా యాత్ర నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.

గత రెండు పంటల సీజన్ల నుంచి కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్ల మిల్లుల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సి ఎం ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మిల్లర్లు, రైతులతో సమన్వయం చేస్తూ వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి , మంత్రులు స్వయంగా సమీక్షా సమావేశాలు



నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. పండిన ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రతిపక్షాల మాటలు నమ్మి అయోమయానికి గురికావద్దని సూచించారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే అధిక ధరకు వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే తమ ప్రభుత్వం మరింత మెరుగ్గా వడ్ల కొనుగోలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. గతంలో "వరి వేస్తే ఉ రి" అన్న పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుతం రైతును రాజుగా చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పంట దిగుబడి నమోదైందని, అధిక దిగుబడి వచ్చినప్పటికీ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం బీజేపీనేనని ఆరోపిస్తూ, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఉద్యమాల తర్వాత వాటిని వెనక్కి తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తయిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని విమర్శించారు. రైతు సంక్షేమం పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు వాస్తవాలను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు భరోసా యాత్రను తెలంగాణలో కాకుండా ఢిల్లీలో నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర బీజేపీ నాయకులకి అనిల్ కుమార్ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, భువనగిరి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా మే 26 (విజన్ ఆంధ్ర ) : కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలోనిర్వహించిన స్నేహ బాలల హక్కుల సదస్సు మరియు మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారితో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ పిడి గారు, డి.డబ్ల్యూ.ఓ శ్రీమతి మల్లీశ్వరి ,మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పండ్ల పంపిణీ



కుల్కచర్ల, మే 26 (విజన్ ఆంధ్ర) : ఉపాధి హామీ కూలీలకు పండ్ల పంపిణీ చేసినట్లు లాల్ సింగ్ తండా సర్పంచి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కుల్కచర్ల మండలం లాల్ సింగ్ తండాలో ఉపాధి హామీ కూలీలకు పండ్లను పంపిణీ చేశారు. సర్పంచి మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలు ఎండల తీవ్రత పట్ల ఉదయాన్నే పనులకు వస్తున్నారనే విషయాన్ని గమనించాలన్నారు. అందుకే కూలీలకు అల్పాహారంగా పండ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచి లవుడియా బుజ్జి, పంచాయతీ కార్యదర్శి శారద, వార్డు సభ్యురాలు శివమ్మ, రమణమ్మ, గ్రామ ప్రజలు రాంచందర్, శంకర్, తులసీరాం, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా సర్వాయిపేట చెరువు నుంచి మట్టిని ఇటుక బట్టీలకు తరలింపు?

### మట్టిని తరలిస్తున్న అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజల వినతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 26 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట గ్రామ చెరువులో నుండి గత రోజులుగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జెసిబిలు పెట్టి టిప్పర్లతో చెరువులోని మట్టిని హుస్నాబాద్ లోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా చెరువులోని మట్టిని వ్యవసాయానికి మొక్కలు పెంపకానికి గ్రామంలోని పొలాలకు మాత్రమే తరలించాలని నిబంధనలు ఉన్న కొందరు మట్టి మాఫియా ఎవరి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే చెరువులో జెసిపిలు పెట్టి టిప్పర్లలో హుస్నాబాద్ శివారులోని ఇటిక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలిసిన ఏమి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొన్ని రోజులుగా యదేచ్చగా రాత్రికి రాత్రి అక్రమంగా చెరువు మట్టిని ఇటిక పట్టిలకు టిప్పర్లలో తరలిస్తున్నారు. సిద్దిపేట కరీంనగర్ జల్లాల సరిహద్దు కావడం అధికారులు పెద్దగా స్పందించకపోవడంతో చెరువులోని మట్టిని ఇష్టారాజ్యంగా చెరువులు తవ్వుతూ మట్టిని తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మట్టిని తరలిస్తున్న అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని సర్వాయిపేట మహ్మదాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు

### - ఏన్కూరు ఎఓ నరసింహారావు

ఏన్కూరు, మే 26(విజన్ ఆంధ్ర): మండలంలో నకిలీ విత్తనాలు అమ్మితే కట్టని చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఏ.నరసింహారావు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామంలో మండల టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో నకిలీ, గ్లైసిల్ బీటీ పత్తి విత్తనాలు వాడొద్దని రైతులకు అవగాహన కల్పించారు. అలాంటి విత్తనాలతో పంటలతో పాటు ఆరోగ్యానికి కూడా ముప్పు ఉంటుందన్నారు. గ్రామాల్లో ఇలాంటి నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రధాన బాధ్యత వహించాలని సూచించారు. గ్రామాల్లోకి వచ్చి నకిలీ విత్తనాలు అడ్వాన్సులు బుకింగ్ చేసే, అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి సమాచారం తెలిసిన వెంటనే వ్యవసాయ లేదా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. పంట కోతల అనంతరం పంట అవశేషాలు భూమిలో కలియదున్నాలని, పంట అవశేషాలు



కాల్చితే భూమి పర్యావరణం దెబ్బతింటాయని ఆయా సెక్షన్లపై జరిమానా మరియు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఫోన్ నంబర్లు అప్డేషన్ వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ గడిగ ప్రసాద్, ఏఈఓ అశోక్, రైతులు, శ్రీహరి, రవి, లక్ష్మ, కళ్యాణ్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గద్దెలు నిర్మాణం చేయండి...

భూపాలపల్లి జిల్లామే 26 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అబ్జర్వర్ మెడల అభిలాష్ గౌడ్ జిల్లా ఇన్చార్జి నరేష్ నేత హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రక్షణ సేన పార్టీ గద్దెలు నిర్మాణం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వారు పిలుపునిచ్చారు



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ అజయ్ రెడ్డి సీనియర్ నాయకులు వినోదు గోవర్ధన్ లడ్డు చుక్క రాజు విగ్నేష్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వరి,మొక్కజొన్న పంటల దగ్ధంతో అనేక నష్టాలు..

### - కాల్చివేస్తే చట్ట ప్రకారం జరిమానా.. ఏవో పెద్ది వాసుదేవ రెడ్డి

భూపాలపల్లి జిల్లారేగొండ,మే26( విజన్ ఆంధ్ర ):వరి కొయ్యలను, మొక్క జొన్న పంట అవశేషాలను కాల్చితే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని అనేక నష్టాలకు దారి తీయడం వంటి సంఘటనలతో పాటు.. హరిత ట్రిబ్యునల్ చట్ట ప్రకారం జరిమాన విధించడం జరుగుతుందని రేగొండ మండల వ్యవసాయ అధికారి (ఏవో) పెద్ది వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల రైతులు పలుచోట్ల తమ వ్యవసాయ భూమిలో పంట వ్యర్థాలను కాల్చి వేస్తున్న సంఘటన లపట్ల స్థానిక మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏవో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ వరి మొక్క జొన్న పంట అవశేషాలను కాల్చడం వల్ల విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది, దానితో దిగుబడి తగ్గిపోతుందన్నారు. భూమి లో పంటలకు అవసరమయ్యే పోషకాలు దెబ్బతింటాయి అలాగే మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో ఉండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. రైతులు అనాలోచితంగా కాల్చివేస్తే ఇతర రైతులకు చెందిన పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం తో రైతులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. భూమిలో కలియదున్నితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. వరి కొయ్యలు మొక్క జొన్న అవశేషాలను నేల లో కలియదున్నడం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలను సమకూర్చి ఎరువుల వాడకాన్ని తగ్గించడం జరుగుతుందని ఏవో పలు సూచనలు చేశారు. పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి తర్వాత ఎకరాకు 50-150 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీనితో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాలు స్థాయిని పెంచవచ్చున్నారు. ఈ విషయంలో రేగొండ మండల రైతాంగం ఎట్టి పరిస్థితుల్లో కూడా వరి కొయ్యలను,మొక్క జొన్న పంట అవశేషాలను కాల్చవద్దని వ్యవసాయశాఖ తరపున ఏవో వాసుదేవ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

లివ్యర్థాలను కాల్చివేస్తే జరిమానా?..

జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం క్రింద 2 ఎకరాల వరకు పంట అవశేషాలు కాల్చినచో జరిమానా క్రింద 2500 రూపాయలు, 5 ఎకరాల వరకు 5000 రూపాయలు మరియు 5 ఎకరాల పైన కాలబెట్టినట్లయితే 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది.

అదే విధంగా వాయు కాలుష్య నియత్రణ చట్టం ప్రకారం 3 నెలల జైలు శిక్ష లేదా 10000 రూపాయలు లేదా రెండు అమలుపరచబడునని మండల వ్యవసాయ శాఖ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి తెలిపారు రైతు సోదరులు వరి, మొక్కజొన్న, ప్రత్తి , మిరప అవశేషాలు కాల్చకూడదని అట్టి అవశేషాలు భూమిలో కలియదున్నుకోవాలని రేగొండ మండల వ్యవసాయ శాఖ తరుపున రైతులకు విజ్ఞప్తి చేశారు.

## "ఎవరి కులం ఎంతో... వారికంత వాటా..!"

**బహిరంగ సభను విజయవంతం చేయండి**

**- BC, SC, ST-JAC అక్కన్నపేట మండల నాయకులు వొద్దిరాల సతీష్**



అక్కన్నపేట మే 26 విజన్ ఆంధ్ర : నేడు (26-05-2026) సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ–జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. "సామాజిక న్యాయం -- రాజ్యాధికారం" సాధనే లక్ష్యంగా, లి"ఎవరి కులం ఎంతో..! వారికంత వాటా..!" అనే నినాదంతో బీసీ, ఎస్సీ, ST-JAC జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో సభ కరపత్రాన్ని ఆవిష్కరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లింగాల పరశురాములు, జేరిపోతుల బిక్షు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సెలింగ్

బెల్లంపల్లి, మే 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి టీజీ పాలిసెట్ కౌన్సెలింగ్ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుందని ప్రిన్సిపాల్ డా. ఎం. దేవేందర్ తెలిపారు. విద్యార్థులు నిర్ణీత తేదీల్లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్, సర్టిఫికేట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదును పూర్తి చేయాలని సూచించారు.

కౌన్సెలింగ్ షెడ్యూల్ మే 27 నుంచి 31 వరకు: ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ మే 29 నుంచి జూన్ 1 వరకు: సర్టిఫికేట్ వెరిఫికేషన్ జూన్ 3 వరకు: వెబ్ ఆప్షన్ల నమోదు జూన్ 6: తొలి విడత సీట్ల కేటాయింపు, జూన్ 6 నుంచి 9 వరకు: సెల్ఫ్ రిపోర్టింగ్, కళాశాలల్లో రిపోర్టింగ్, జూన్ 9, 10 తేదీల్లో: తరగతుల ప్రారంభం

ఫైనల్ ఫేజ్ జూన్ 15: ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల జూన్ 20: సీట్ల కేటాయింపు, జూన్ 27, 28 తేదీల్లో: సీట్ల జాయినింగ్ జూలై 8 వరకు: స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. పూర్తి వివరాలకు్్ౖరజుశీశ్రీ.ఎ.ఎవ్.అఆ.అఅ? ను సందర్శించాలని సూచించారు.

# ఖైతలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలన:

**- నిరుపేదల కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తా, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,**

**- అమృతనగర్ తండా వాసులకు 62 ఇళ్ల పంపిణీ ఏర్పాట్ల పరిశీలన,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 26, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఖైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. అమృతనగర్ తండాకు చెందిన 62 మంది నిరుపేద కుటుంబాలకు బుధవారం ఇళ్ల పంపిణీ జరగనున్న నేపథ్యంలో అక్కడ చేపట్టిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర అంశాలను సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ చిత్తారమ్మ బస్తీతో పాటు ఖైతలాపూర్‌లో మొట్టమొదటిసారిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. గతంలో లాటరీ పద్ధతిలో అమృతనగర్ తండాకు చెందిన 67 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామని, ప్రస్తుతం మిగిలిన 62 మంది నిరుపేద కుటుంబాలకు కూడా అదే ప్రాంతంలో ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మేలు జరిగే విషయంలో రాజకీయాలకు తావులేకుండా పని చేయాలని తాను ఎప్పుడూ నమ్ముతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీలకతీతంగా ముందుంటానని పేర్కొన్నారు. స్థానికంగా నివసిస్తున్న పేద కుటుంబాలకు 10 శాతం ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విలేకరులకు కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి శ్రీధర్ బాబులను విజ్ఞప్తి చేశారు. ఫతేనగర్ ప్రాంతంలో అమృతనగర్ తండా వాసులు ఖాళీ చేసిన స్థలాన్ని మళ్లీ వారికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి తండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్ ) నిధుల ద్వారా తానే కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, ఎమ్మార్వో స్వామి, ఇంజనీరింగ్, హౌసింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా బెల్లి లలితక్క వర్ధంతి

మల్హర్, మే26 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం తెలంగాణ గానకోకిల బెల్లి లలితక్క 27వ వర్ధంతి వేడుకలను కుల ప్రజా సంఘాల మండల కన్వీనర్ దేవి భూమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల, ప్రజా సంఘాల జిల్లా చైర్మన్ పీక కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీక కిరణ్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన పాట, మాటతో సబ్బండ వర్గాలను చైతన్యం చేస్తూ పల్లెల్లో ఉద్యమ జ్వాలను రగిలించిన ధీరవనిత బెల్లి లలితక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగామ జనార్ధన్, జిల్లా కో-కన్వీనర్ ఐతే బాపు, మండల కో-కన్వీనర్ గద్దం లచ్చన్న, బోయిని రాజన్న, యాదండ్ల గట్టయ్య, వేల్పుల నారాయణ, యాట్ల శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సామాజిక మార్పే లక్ష్యం

**- సిపి రష్మి పెరుమాల్, ఐపిఎస్, సిద్దిపేట జిల్లా.**

గజ్వేల్ నియోజకవర్గం, 26 మే 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లాలోని గ్రామాలను మరింత సురక్షితంగా, పటిష్టంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్, ఐపిఎస్ 'మన పోలీస్ -- మన ఊరు' అనే వినూత్న సామాజిక పోలీసింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా సిపి గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ రక్షణే ధ్యేయంగా 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా అహ్మదీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు , ప్రధాన కూడళ్లను కవర్ చేస్తూ ఏర్పాటు చేసిన 25 సీసీటీవీ కెమెరాలను, అలాగే ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన 14 మైకుల ఆడియో కనెక్టివిటీ సిస్టమ్‌ను సిపి రష్మి పెరుమాల్ గారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సిపి ప్రారంభించారు. ఇదే వేదికపై వృద్ధులకు నడవడానికి ఉపయోగపడే చేతికర్రలను పంపిణీ చేశారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించేందుకు గాను.. గ్రామ యువతకు మరియు పోలీస్ సిబ్బందికి మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ మ్యాచ్‌కు సిపి గారు టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ప్రధాన వేదికపై ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్స్, రోడ్డు భద్రత పై రూపొందించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. అనంతరం ఒగ్గు కళాకారులు తమ అద్భుతమైన జానపద పాటలు, నృత్యాల ద్వారా మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలు, హెల్మెట్ ధరించడం యొక్క



ప్రాముఖ్యత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్, ఐపిఎస్ మాట్లాడుతూ తమకు ఘనస్వాగతం పలికిన అహ్మదీపూర్ గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికే ఈ 'మన పోలీస్ -- మన ఊరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. ప్రజలు తమ సమస్యలను పోలీసులతో ధైర్యంగా, స్వేచ్ఛగా పంచుకోవాలి. మీ సమస్యల పరిష్కారానికి పోలీసులు శాయశక్తులా కృషి చేస్తారు. ఒకవేళ సమస్యలు ఇతర శాఖలకు సంబంధించినవి అయితే, ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ రోజు ప్రారంభించుకున్న సీసీటీవీ కెమెరాలు గ్రామ రక్షణ కవచాలు. మొబైల్ ఫోన్‌ను ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో, ఈ కెమెరాలను కూడా అంతే జాగ్రత్తగా మెయింటైన్ చేయాలి. వ్యాపార సంస్థలు, దుకాణాలు, వ్యక్తిగత ఇళ్ల వద్ద కూడా సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. రాంగ్ రూట్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతి వేగం లాంటివి ప్రాణాలకే ప్రమాదం. వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు ఇళ్ల లోపలే పడుకోవాలని విలేజ్ పోలీస్ అధికారులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. ఇటీవల బెజ్జంకి ప్రాంతంలో వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన గ్యాంగ్‌ను పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. కాబట్టి, మహిళలు రాత్రి వేళల్లో మెడలో బంగారు ఆభరణాలు ధరించి ఇంటి బయట నిద్రించవద్దని సూచించారు. గ్రామంలో సాయంత్రం లేదా రాత్రి వేళల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడ ఆడుకుంటున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. చిన్న పిల్లలు గ్రామంలోని చెరువులు, కుంటలకు ఈతకు వెళ్లేటప్పుడు.. ఖచ్చితంగా ఈత వచ్చిన పెద్ద మనుషులు తోడుగా ఉండాలి లేదా తగిన రక్షణ చర్యలు తీసుకున్న తర్వాతే పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, అహ్మదీపూర్ గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నిధులపై యువత నిఘా

## - శివాయపల్లిలో పారదర్శకత కోసం సమాచార హక్కు ద్వారా దరఖాస్తు

## - ప్రజాధనం వినియోగం ప్రజలకు తెలియాలని డిమాండ్

పెద్ద శంకరంపేట్: మే 26 :విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలం శివాయపల్లి గ్రామానికి వచ్చిన నిధులు, వాటిని ఏఏ పనుల నిమిత్తం ఖర్చు చేశారనే పూర్తి వివరాలు వెల్లడించాలని కోరుతూ గ్రామ యువకులు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. మంగళవారం గ్రామ యువకులు ముందుకు వచ్చి ఎంపీడీవో క్రాంతి కుమార్‌కు సమాచార హక్కు పత్రాన్ని అందజేశారు. గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధుల వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని యువకులు తెలిపారు. పనుల వారీగా చేసిన ఖర్చులు, మంజూరైన పనులు, పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు ఇవ్వాలని కోరారు. ప్రజాధనం వినియోగంలో పారదర్శకత ఉండాలని, గ్రామ ప్రజలకు నిజమైన సమాచారం అందాలని యువకులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి పేరుతో వచ్చిన నిధులు ఎలా వినియోగించారో ప్రజలకు తెలియజేయడం అధికారుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ప్రవీణ్, కుక్కల అంజయ్య, చిలకముక్కు మల్లేశం, చిలకముక్కు వెంకటేశం, దండు చంద్రయ్య, దండు బేత్తయ్య, కుక్కల శ్రీను, చిలకముక్కు సత్యయ్య, కుక్కల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు మరింత కృషి చేస్తా: చిట్యాల శ్వేత

## - చిట్యాల శ్వేతను సత్కరించిన చేవెళ్ల రజక సంఘం నాయకులు



చేవెళ్ల, మే 26 ( విజన్ ఆంధ్ర): మహిళల హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధి కోసం తనవంతు కృషి కొనసాగిస్తానని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత పేర్కొన్నారు. మంగళవారం పాలకుర్తిలోని ఆమె నివాసంలో చేవెళ్ల మండల రజక సంఘం నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ... మహిళల సమస్యల పరిష్కారానికి కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. సమాజంలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల రజక సంఘం, జిల్లా సీనియర్ నాయకులు సిహెచ్ జంగయ్య, పాండు, శ్రీనివాస్, న్యాలట మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, చేవెళ్ల మండల రజక సంఘం మాజీ అధ్యక్షులు చెన్నయ్యల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

# గుడుంబా స్వాధీనం..



బెల్లంపల్లి, మే 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పోలీసులు మంగళవారం ఉదయం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో గుడుంబా నిల్వలుపై దాడులు

బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించారు.

తనిఖీల్లో భుక్యా రంజిత్ వద్ద 20 లీటర్లు, బానోత్ వాగేష్ వద్ద 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 1200 లీటర్ల గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లంపానకం, సామాగ్రి ధ్వంసం చేశారు. గ్రామంలో 30 మోటార్‌సైకిళ్లు, 5 ఆటోలు, 4 ట్రాలీల పత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు

సీఐ హనుక్ మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా తయారీ లేదా విక్రయంలో ఎవరైనా పాల్గొన్నట్లు గుర్తిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . ప్రజలు అక్రమ మద్యం తయారీ, వినియోగానికి దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ కిరణ్, ఏఎస్సై లు అలీ, తిరుపతి లతో పాటు రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలోనే తొలిసారిగా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో గ్లాస్ బ్రిడ్జి

## - తుది దశకు చేరుకున్న గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం

## - గ్లాస్ బ్రిడ్జితో పాటు ఎల్లమ్మ చెరువుకట్టపై సుందరీకరణ పనులు

## - సిద్దిపేట జిల్లా మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి





హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 26 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే హుస్నాబాద్ అభివృద్ధి ఎల్లమ్మ చెరువు సుందరికరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 18 కోట్ల నిధులు బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేశారని సిద్దిపేట జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధ చొరవతో తెలంగాణలో మొదటిసారిగా ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ స్థానిక ఎల్లమ్మ చెరువులో ఐదు కోట్లనిధులచే మంత్రి ప్రత్యేక చొరవతో గ్లాసు బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని,బ్రిడ్జిపై గ్లాస్ ఫిటింగ్ పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు.గ్లాస్ బ్రిడ్జి నిర్మాణం హుస్నాబాద్ పట్టణ ఎల్లమ్మ చెరువుకి సుందరీకరణ గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. త్వరలోనే రెండు మూడు నెలల్లో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా

రెండు కోట్లతో ఎలక్ట్రిషన్ పనులు రెండు కోట్లతో గ్రానైట్ పనులు రెండు కోట్లతో రేలింగ్ పనులు బతుకమ్మ ఘాట్ చెరువులో బోట్ కూడా 24 గంటలు నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎల్లమ్మ చెరువులో ప్రస్తుతం సగం టీఎంసీ మాత్రమే నీరు నిల్వ ఉంటుందని రాబోయే రోజుల్లో ఒక టిఎంసి నీటి నిలువ వుండే విధంగా ప్రత్యేకంగా గౌరవెల్లి రిజర్వాయర్ నుంచి ఎప్పటికీ హుస్నాబాద్ చెరువులోకి నీళ్లు వచ్చే విధంగా ప్రత్యేకంగా వాల్ నిర్మిస్తున్నారన్నారు. సిద్దిపేట కోమటి చెరువు తరహాలో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, ప్రత్యేక పార్కును ఏర్పాటు చేస్తున్నారని స్థానిక ప్రజలే కాకుండా విహారయాత్ర లాగే అందరూ వచ్చే విధంగా ఆహ్లాదకరంగా అభివృద్ధి జరుగుతుందన్నారు దీంతో ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా చెరువులో నీళ్లతో నిండుగా ఉండడంతో చెరువు కింద పారకంతో పంటలు కూడా పండుతాయన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థి నాయకుడిగా ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్నదని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఆనాడు హుస్నాబాద్ లో ఎమ్మెల్యేగా బొప్పరాజు లక్ష్మీకాంతరావు అభివృద్ధి చేశారని ఈనాడు మంత్రిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ని అభివృద్ధి చేస్తున్నారన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి

మల్హర్, మే26 విజన్ ఆంధ్ర : మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా మలహర్ రావు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై రౌండ్ టేబుల్ సమావేశం, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కేస్ వర్కర్ సరిత మాట్లాడుతూ.. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలికల చదువు అర్ధాంతరంగా ఆగిపోవడంతో పాటు, తీవ్ర ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి ఎదురవుతాయని వివరించారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఇలాంటి వివాహాలు జరిపించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్‌లైన్, 14567 నెంబర్లకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, అరుణ, లక్ష్మి, బాలమ్మ, బాలికలు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## నేలకొరిగిన భారీ వృక్షం.. తప్పిన ప్రమాదం



భూపాలపల్లి జిల్లా 26 మే (విజన్ ఆంధ్ర) : చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం వీచిన ఈదురు గాలుల ధాటికి ఓ భారీ వృక్షం ఒక్కసారిగా నేలకొరిగింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు కొనసాగుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఒకవేళ పాఠశాల నడుస్తున్న సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. వడగళ్ల కూడిన వాన కురిసింది, చెట్టును తీసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. భారీ వృక్షం పడడంతో చూడడానికి వస్తున్న జనం

### మోకాళ్లపై కూర్చుని...

## డిమాండ్లు నెరవేర్చాలని...

**- తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏలు.**

**- కుల్కచర్లలో మోకాళ్లపై కూర్చుని నిరసన.**

కుల్కచర్ల, మే 26 ( విజన్ ఆంధ్ర) : వీఓఏలు గత తొమ్మిది రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. మంగళవారం కుల్కచర్లలో వీఓఏలు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ.... తాము గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమకు రూ. 20 వేల జీతం ఇచ్చేలా చూడాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించి ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించేలా చూడాలన్నారు. అంతేకాకుండా పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో వీఓలు లలిత, కల్పన, కృష్ణవేణి, అనురాధ, కవిత, సునీత, శివలీల, అంజయ్య, రమేష్, నర్సిములు, సునిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం

**- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి.**

**- అధిక సంఖ్యలో హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు.**



తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రడం సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో డాక్టర్. పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని, అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడం కోసం ఖ ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించిందన్నారు. ఈ కమిటీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేసేలా మనం అందరం ఒక ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. జూన్ 21వ తేదీన హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం భారీ ఎత్తున ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ తప్పకుండా స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఖం కృష్ణా రావు గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితంగానే సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు. ఆ కృతజ్ఞతతోనే నేడు తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణ లో పట్టం కట్టారన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు దోకుపర్తి. సుబ్బారావు, పగడాల నరేందర్, పొనుగోటి సంపత్, నందిగామ రాజ్ కుమార్, లింగనబోయిన సతీష్, చీకటి కార్తీక్, పమ్మి రవి, పాలకుర్తి. కృష్ణ, బత్తిని మధు గౌడ్, భూక్యా నాగేశ్వర రావు,కోడిరెక్క ఉమా శంకర్,బొబ్బిల్ల భరత్ చంద్ర,దరిపల్లి వీర బాబు,చౌహాన్, 1969 ఉద్యమకారులు వీణ ఖాసీం, రమా దేవి,బొడ్డు గ్లోరీ, కొరివి ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం - బతుకు ఆగం

**బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత**

**ఎంఈఓ చిదిరాల సుధాకర్, ఎస్సై జి. అమూల్య.**



భూపాలపల్లి జిల్లా (టేకుమట్ల) 26 మే (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా టేకుమట్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో "బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సరోజన అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి సుధాకర్, ఎస్సై అమూల్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు వారి విద్యను, ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. పిల్లలను పాఠశాలలోనే కొనసాగించడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందని సూచించారు.

ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరించి, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై కూడా అవగాహన కల్పించారు. డిసిపియు సోషల్ వర్కర్ కుమార్ కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకం, అక్రమ దత్తతలపై వివరాలు తెలియజేశారు. చైల్డ్ లైన్ ప్రతినిధి కళావతి ,18 సంవత్సరాల లోపు బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేసి, పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైతే 1098 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, ఏపీఎం మంజుల, డీహెచ్‌డబ్ల్యూ అనూష, సఖి ప్రతినిధి మాధవి, చైల్డ్ లైన్ సభ్యులు, భరోసా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, మహిళలు , బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి..

**తిరుమలగిరిలో ఘటన.. - కిందికి వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్‌పై రైతుల ఆగ్రహం..**



భూపాలపల్లి జిల్లా, రేగొండ, మే26( విజన్ ఆంధ్ర ) రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన ఓరువాల రాజు కు చెందిన ఆవు సుమారు 40000/రు విలువ గల ఆవు తిరుమలగిరి శివారులో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కొన్ని నెలలుగా భూమి మీదనే అమరచడంతో ప్రమాదకరంగా ఉంది. మంగళవారం మేతకు వెళ్లిన ఆవు ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. చుట్టూ ఉన్న గడ్డి కాలిపోయి ఉండడం షాక్ తీవ్రతకు నిదర్శనం. సమాచారం తెలుసుకున్న రైతులు ఘటనా స్థలానికి చేరుకొని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని పలుమార్లు ఏఈ, డీఈల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఆవు మృతి చెందిందని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను సరిచేయాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆవు యజమానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మనుషుల ప్రాణాలకూ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు పంపించాలి

## - బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేందర్



భూపాలపల్లి జిల్లా, రేగొండ,మే 26 (విజన్ ఆంధ్ర) : రేగొండ ఉమ్మడి గోరుకొత్తపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇసుక టోకెన్లు ఇవ్వకపోవడం మూలంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నిలిచి పోయాయని బిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ ఆరోపించారు. ఇతర మండలాల్లో టోకెన్లు అందజేస్తున్నప్పటికీ గోరకొత్తపల్లి మండలంలో మాత్రం టోకెన్లు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి టోకెన్లు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

# కేశవగూడ గ్రామ చర్చికి రూ.1.50 లక్షల విరాళం అందించిన పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్,మే 26(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని కేశవగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చికి మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పట్నం అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చర్చి అభివృద్ధి పనులకు ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒగ్గురాజు,మాజీ సర్పంచ్ కవిత,మాజీ ఎంపిటిసి మధుకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

# వరి కొనుగోలు కేంద్రంలో లారీలు లేక రైతుల ఇబ్బందులు

## -సొంత వాహనాలతోనే ధాన్యం తరలింపు

చౌటకూర్ మే 26 ( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో వివిధ గ్రామాలలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, రోజుల తరబడి లారీలు రాకపోవడంతో రైతులే తమ సొంత ట్రాక్టర్లు, ఇతర వాహనాలను ఏర్పాటు చేసుకుని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇప్పటికే భారీగా వరి బస్తాలు పేరుకుపోయి ఉండటంతో వర్షాలు పడితే ధాన్యం తడిసిపోతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు రైతులు అదనపు ఖర్చులు భరిస్తూ సొంత వాహనాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు రవాణా ఖర్చులు పెరగడం, మరోవైపు కూలీల వ్యయం అధికమవడంతో రైతులకు ఆర్థిక భారం మరింత పెరుగుతోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన లారీలు ఏర్పాటు చేసి, ధాన్యాన్ని వేగంగా రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా లింగంపల్లి ప్రదీప్ రావు నియామకం..



భూపాలపల్లి జిల్లా, రేగొండ,మే 26 (విజన్ ఆంధ్ర ) : రేగొండ మండలంలోని గూడపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి ప్రదీప్ రావును బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గుండె గణేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ నమ్మినసిద్ధాంతం కోసం కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు వస్తుందని తాను గతంలో రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేశానని, నిరుద్యోగ యువత పడుతున్న కష్టాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తూ, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఉద్యోగ నోటిఫికేషన్ పట్ల వ్యవహరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు ఎండగాడుతూ సోషల్ మీడియా ద్వారా యువతను జాగృతం చేస్తూ బిజెపి అనుమల సంస్థ అయిన బీజేవైఎం జిల్లా, రాష్ట్ర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఎంతోమంది యువతను పార్టీ వైపు నడిపిస్తూ అలాగే మా తాత జనసంఘ బిజెపి సీనియర్ నాయకులు జగన్మోహన్‌రావు అడుగుజాడల్లో నడుస్తూ బీజేవైఎం ను రాష్ట్రంలో అవిరలంగా కృషి చేస్తూ ముందుకు నడిపిస్తానని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా బిజెపి నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు గుండె గణేష్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

భూపాలపల్లి జిల్లా,రేగొండ,మే 26 (విజన్ ఆంధ్ర) అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఇసుకతో సహా తో సహా పట్టుకొని సీజ్ చేసినట్లు మంగళవారం రేగొండ ఎస్సై డి సుధాకర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మొగుళ్లపల్లి మండలం బద్దంపల్లి గ్రామానికి చెందిన బద్దం జైపాల్ రెడ్డి తన ట్రాక్టర్లో వాగుల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ట్రాక్టర్లో ఇసుకలోడుతో రేగొండ మండలానికి తరలిస్తుండగా సమాచారం మేరకు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుకతో ట్రాక్టర్ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ట్రాక్టర్ యజమానులు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# టీపీసీసీ సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా మల్కగల్ల కరుణాకర్

## - ఢిల్లీ ఇందిరా భవన్‌లో నియామక పత్రం అందజేసిన ఏఐసీసీ నేతలు



గజ్వేల్, 26 మే 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సర్పంచ్ యువ నాయకుడు మల్కగల్ల కరుణాకర్ కు అరుదైన గౌరవం దక్కింది. ఆయనను సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. హస్తినలో ఘనంగా నియామక ప్రక్రియ. ఢిల్లీలోని ఏఐసిసి ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి ముఖ్య నేతల సమక్షంలో కరుణాకర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. జాతీయ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ (ఎమ్మెల్యే) కవ్వంపల్లి సత్యనారాయణ, మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ఈ పత్రాన్ని అందజేసి,ఆయనను అభినందించారు. రిమ్మనగూడలో హర్షాతిరేకాలు సాధారణ కార్యకర్త స్థాయి నుండి కష్టపడి పనిచేస్తున్న కరుణాకర్ కు జిల్లా స్థాయి పదవి దక్కడం పట్ల గజ్వేల్ నియోజకవర్గంతో పాటు రిమ్మనగూడ గ్రామస్తులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ స్థాయి నుండి వచ్చిన నాయకుడికి ఢిల్లీ స్థాయిలో గుర్తింపు లభించడం విశేషం. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఏఐసీసీ నాయకత్వానికి రాష్ట్ర నేతలకు మరియు గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి కి రుణపడి ఉంటానని తెలిపారు. జిల్లాలోని దళిత సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడానికి నిరంతరం శ్రమిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# గ్రామ చెరువు మొరం దుర్వినియోగంపై గ్రామస్థుల ఆందోళన

చౌటకూర్ మే 26 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని వెండికోల్ గ్రామంలో గ్రామ చెరువులో నుంచి తీస్తున్న మొరం వినియోగంపై గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడాల్సిన చెరువు మొరాన్ని కొందరి వ్యక్తిగత పొలాలకు తరలించడం సరికాదని గ్రామ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. గ్రామ అవసరాల కోసం వినియోగించాల్సిన సహజ వనరులను ఇతరుల వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం వల్ల భవిష్యత్తులో గ్రామానికే నష్టం వాటిల్లే అవకాశముందని వారు పేర్కొంటున్నారు. ఇటీవల వరకు గ్రామ రహదారుల అభివృద్ధి కోసం చెరువు మొరం వినియోగించడం మంచి విషయమే అయినప్పటికీ, ప్రస్తుతం పెద్ద ఎత్తున చేన్లలోకి మొరం తరలించడం సరికాదని గ్రామస్థులు అంటున్నారు. వందలాది ట్రిప్పుల మొరాన్ని వ్యక్తిగత భూముల్లో వేయడం వల్ల రేపటి రోజున గ్రామ ప్రజలకు ఇళ్ల నిర్మాణం లేదా ఇతర అత్యవసర అవసరాల కోసం మొరం కావాల్సి వచ్చినప్పుడు గ్రామ చెరువులో అందుబాటులో లేకపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, “మన గ్రామ చెరువు నుంచి వచ్చే మొరం ముందుగా గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజల అవసరాలకు ఉపయోగపడాలి. రోడ్లు, ప్రభుత్వ పనులు, గ్రామానికి ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు మొరం వినియోగిస్తే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ వ్యక్తిగత చేన్లకు తరలించడం వల్ల భవిష్యత్తులో గ్రామానికే ఇబ్బందులు తలెత్తుతాయి” అని తెలిపారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి వెంటనే స్పందించి చెరువు మొరం వినియోగంపై స్పష్టమైన నియంత్రణలు తీసుకురావాలని, గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే గ్రామ సహజ వనరులను పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం..

**- గ్రామ స్థాయి నుంచి కార్యాచరణ సిరిసిల్ల**

**-వేములవాడ కార్యకర్తల సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్ పిలుపు**

**ఓట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలి..**

**- యువ ఓటర్ల నమోదు పెంచాలి**



కుత్బుల్లాపూర్, మే 26 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. సిరిసిల్ల డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలను సమర్థవంతంగా పునర్వ్యవస్థీకరించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో పార్టీకి బలమైన నిర్మాణాన్ని కల్పించాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, నకిలీ ఓట్ల తొలగింపులో బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చి కాంగ్రెస్ పార్టీకి ప్రజాభిమానాన్ని మరింత పెంచేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి, కోఆర్డినేటర్లు బొమ్మ శ్రీరాం, ఖాజా ఫక్రుద్దీన్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 26, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యులు చందన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని తెలిపారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద బాల్య వివాహాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిజ్ఞలో, "నేను బాల్య వివాహాలను



ప్రోత్సహించను. నా పరిసరాల్లో బాల్య వివాహాలు జరుగకుండా కృషి చేస్తాను. బాలల హక్కులను కాపాడుతూ, బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తాను" అని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు రామ్మోహన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాగేష్‌రావు, ఆల్వాల్ మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, జిల్లా బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, రహీమ్, మండల డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి బృందం సభ్యులు, వీరితోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, యువజన సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### వంగరలో పీవీ విజ్ఞాన కేంద్రం, పీవీ స్వగృహంలోని ఫోటో మ్యూజియాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

హన్మకొండ జిల్లా/ భీమదేవరపల్లి: 26 మే 2026(విజన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం మాజీ ప్రధానమంత్రి దివంగత పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పీవీ స్ఫూర్తి వనంలోని ఫోటో గ్యాలరీ, సైన్స్ మ్యూజియం, సమావేశ మందిరాన్ని సందర్శించిన కలెక్టర్, అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పర్యాటక శాఖ, కుడా అధికారులకు సూచించారు. తాగునీటి పైపులైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 28 నాటికి అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

అనంతరం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగృహంలో ఏర్పాటు చేస్తున్న ఫోటో మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.

పీవీ నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో దిగిన



అరుదైన ఫోటోలను కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. వివిధ సందర్భాల్లో దిగిన ఫోటోల ప్రాముఖ్యతను పీవీ కుటుంబ సభ్యులు పీవీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, పీవీ మదన్ మోహన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా వివిధ దేశాల నుంచి పీవీ నరసింహారావుకు లభించిన పురస్కారాలు, ఆయన రచించిన పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పీవీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, పర్యాటక శాఖ డీఈ ధనరాజ్, ఏఈ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూరుగుపాడు మండలం మేజర్ గ్రామపంచాయతీ సారపాక

బూర్గంపాడు మండల ప్రతినిధి మే 26 విజన్ ఆంధ్ర ) : పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ రేట్లు వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ డిమాండ్

సారపాక బస్టాండ్ సెంటర్లో పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని నిరసన ఆందోళన ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విచ్చలవిడిగా రెచ్చిపోయి ప్రజల పైన భారాలు మోపుతున్నారని అన్నారు

అంతేకాదు ప్రజల్ని మతాల పేరుతో కులాల పేరుతో పక్కదారి పట్టిస్తూ మోడీ ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ ధరలు పెంచుతున్నారని ప్రజలకి ధరలు పెరుగుతున్న కూడా ప్రభుత్వంపై దృష్టి లేకుండా పక్కదారి పట్టిస్తున్న మోడీ ప్రభుత్వం

అందుకు ఇవ్వాలా దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు నిత్యవసర సరుకులు కొనుక్కొని తినలేని చితికి తెచ్చిన మోడీ

పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పై ధరలు పెంచితే సామాన్యుడు కొనుక్కొని తినలేని దౌర్భాగ్యానికి తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వం ఉప్పు దగ్గర నుండి పప్పు మంచి నూనె ఇతర ప్రజలు ఉపయోగపడే నిత్యవసర సరుకులపై భారాలు మోపుతున్న కార్పొరేట్ శక్తులు దేశంలో ఉన్న సంపద మొత్తం అదాని అంబనీకే కట్టపెడుతున్నారని తెలిపారు



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన కానుంచి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు నిరుద్యోగం బజారున పడుతున్నారు చదువుకున్న విద్యార్థులు అనేకమైన తప్పుడు మార్గాలలో నడుస్తున్నారు ఉద్యోగాలు లేక చదువుకున్న విద్యార్థులకు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని మభ్యపెట్టి అధికారంలోకి వస్తున్న మోడీ కానీ ఎక్కడ ఉద్యోగాలు ఇవ్వలేదు అందుకు ప్రభుత్వానికి యువత బుద్ధి చెప్పాలని గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని మోటార్ సైకిల్ వెహికల్స్ కూడా నడపలేని పరిస్థితిలో ఇవాళ పెట్రోల్ డీజిల్ విపరీతంగా రేట్లు పెంచుతున్నారు మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాలు ఎన్నికలు అయిన వెంటనే ఇప్పటికీ పది రోజుల్లో నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ పెంచి పది రూపాయల దాకా పెంచారు ఇప్పుడు సుమారు ఒక లీటరు పెట్రోలు 117కు పెరిగింది అంటే 60 రూపాయలు పెట్రోలు ఉన్న గతంలో ఈ రోజున ఇంత పెద్ద ఎత్తున ధరలు పెంచడం దారుణమైన విషయమని అన్నారు గత వారం రోజుల్లో క్రూడ్ ఆయిల్ ధర 110 డాలర్ల నుంచి 92 డాలర్ల కంటే కిందుకు పడిపోయింది కానీ మనకు మాత్రం నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారు ఎందుకిలా జరుగుతుంది అంటే ఈ దేశంలో సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా ధరల మీద ధరలు పెంచుతున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు అర్థం చేసుకోవాలి ఈ యొక్క పెంపుదల ఇంతటితో ఆగదు రోజు రోజు పెరుగుతూనే ఉంటది కాబట్టి ప్రజలందరూ కూడా పోరాటాలు ఉద్యమంలోకి రావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిద, భయ్యా రాము, గుంటుక కృష్ణ ,పాండవుల రామనాథం, కనకం వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

### - సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ఉదారత

మల్హార్, మే 26 విజన్ ఆంధ్ర :ఎడ్లపల్లి గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఉపశమనం కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఒక్కరికీ చేతినిండా పని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. అలాగే, పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెన్నబోయిన సుగుణ, లావుడ్య రవీందర్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం

### - ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం



దౌల్తాబాద్, మే 26 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్యవివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతోందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ స్థాయిలో ప్రజల్లో చైతన్యం పెంచి బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహశీల్దార్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానాస్పద బాల్యవివాహాల సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.

ఎంపీడీవో అఫ్జలోద్దిన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి బాలికల విద్యాభ్యాసం కొనసాగించేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఎస్సై గంగాధర అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలపై ప్రజలకు అవగాహన పెంచాలని, ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీఎం మహిపాల్, వ్యవసాయాధికారి సాయికిరణ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో అధికారులు గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు గిరిజ, రేణుక మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణలో అంగన్‌వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో బాల్యవివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణతో పాటు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలి



బోధన్, మే 26(విజన్ ఆంధ్ర) : బోధన్ మండలం ఐకేపీ వివోఏ లు బోధన్ లో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. వివోఏ లకు కనీస వేతనం 26,000రూపాయలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వివోఏ లకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలని, వివోఏ లకు సాధారణ,ఆరోగ్య భీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని,ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని,58 జీవో ను సవరించాలని తదితర డిమాండ్లతో నిరవధిక సమ్మె చేపట్టారు. డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతంగా కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

# విద్యుత్తు స్తంభంపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

కుల్కచర్ల, మే 26 (విజన్ ఆంధ్ర) : విద్యుత్తు స్తంభంపై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండలం హన్మ్యానాయక్ తండాలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి...గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి హన్మ్యానాయక్ తండాలో విద్యుత్తు స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్తు సంబంధిత అధికారులు నామమాత్రంగా మరమ్మతు పనులు చేయడంతో తండాలో విద్యుత్తు సరఫరా సక్రమంగా లేదు. దీంతో తండాకు చెందిన రాంచందర్ నాయక్ (51) అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభంపైకి ఎక్కి మరమ్మతులు చేయాలనుకున్నాడు. కాని స్తంభం పై నుంచి అదుపు తప్పి జారిపడటంతో తలకు భలమైన గాయమైంది. తీవ్ర రక్తస్రావంతో అతడు చనిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు కుల్కచర్ల పోలీసు ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేశారు. మృతుని కుమారుడు అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలియజేశారు.



# బెల్లంపల్లి వార్డ్ లలో నిధులు కేటాయింపుపై స్టోరీ

### - బెల్లంపల్లి మున్సిపాలిటీలో నిధులపై విమర్శలు
### - కొన్ని వార్డులకే లక్షలలో కేటాయింపులా..
### - మిగతా వార్డుల అభివృద్ధి ఎక్కడ..
### - రాజకీయ ప్రాధాన్యతలతోనే నిధుల పంపిణీ

బెల్లంపల్లి మే 26 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల విషయంలో వివాదాలు .

పట్టణంలోని కొన్ని వార్డులకు మాత్రమే సిఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులు భారీగా కేటాయిస్తూ, మిగతా వార్డులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా అవసరాల కంటే రాజకీయ ప్రాధాన్యతలకే పెద్దపీట వేస్తున్నారంటూ మున్సిపల్ అధికారులు, పాలకవర్గంపై ప్రతిపక్షం, ప్రజలు,కొందరు కౌన్సిలర్లు మండిపడుతున్నారు.

పట్టణంలోని అనేక వార్డుల్లో ఇప్పటికీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే బురదతో నిండిపోయే వీధులు, మురికి కాలువలు లేక నిలిచిపోయే మురుగు నీరు, శిథిలా వ్యవస్థ లో కరెంటు స్తంభాలు వీధి దీపాలు లేక చీకట్లో మగ్గుతున్న కాలనీలు



ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కౌన్సిలర్లు నాయకులు ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ వార్డులకు నిధులు కేటాయించాలని పలువురు కౌన్సిలర్లు గతంలో వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదని వాపోతున్నారు, అయితే కొన్ని వార్డుల్లో మాత్రం వరుసగా అభివృద్ధి పనులు కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇటీవల విడుదలైన సిఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధుల కేటాయింపుల్లో కూడా అసమానతలు ఉన్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కొన్ని వార్డులకు భారీగా నిధులు మంజూరు చేసి, మరికొన్ని వార్డులను పూర్తిగా పక్కనపెట్టారని మండిపడుతున్నారు. ప్రజల అవసరాలు కాకుండా రాజకీయ అనుబంధాలే నిధుల కేటాయింపులకు ప్రమాణాలుగా మారాయని విమర్శిస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు 14 మంది కాంగ్రెస్, 14 మంది బీఆర్ఎస్, ఒక బీజేపీ, ఐదుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులను గెలిపించి సమాన తీర్పు ఇచ్చినా, అభివృద్ధి విషయంలో మాత్రం ఆ సమతుల్యత కనిపించడం లేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

నిధులు అందక అభివృద్ధి పనులు చేపట్టలేక, కొందరు కౌన్సిలర్లు తమ వార్డుల్లో ప్రజలను ఎదుర్కోలేని పరిస్థితి నెలకొన్నదని సమాచారం. వార్డులకు నిధులు రావాలంటే రాజకీయ నాయకుల అండదండలు ఉండాల్సిందేనని, లేకుంటే నిధులు రావడం లేవంటూ కొందరు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ జోక్యం చేసుకుని మున్సిపాలిటీలో నిధుల కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని, ప్రజలు నాయకులు కోరుతున్నారు.

## మల్లన్నకు వెండి పళ్ళెం బహూకరణ

కొమురవెల్లి, మే 26( విజన్ ఆంధ్ర) : ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి సికింద్రాబాద్ వాసవి నగర్ కు చెందిన భక్తుడు తమ్మన గోపాలరావు , మహాలక్ష్మి దంపతులు ఒక కేజీ వెండి పాత్రలు ( రెండు వెండి పళ్లెం లు )స్వామివారి దేవాలయానికి సమర్పించారు. దేవాలయ కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి కృష్ణ ప్రసాద్ కు అందజేసి తగు రశీదు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం స్వామివారి శేష వస్త్రములు , ప్రసాదం అందించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ , ఏఈఓలు బుద్ధి శ్రీనివాస్ , రావుల సుదర్శన్, పర్యవేక్షకులు చంద్రశేఖర్ , అకౌంటెంట్ దేశపతి శంకర్ జూనియర్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు ఉన్నారు.

## వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### - సమ్మెకు మద్దతు ప్రకటించిన చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు

బోనకల్, మే 26(విజన్ ఆంధ్ర)ఐ.కె.పి వి.ఓ.ఏల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జే.ఏ.సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వి.ఓ.ఏలు సమ్మె బాట పట్టారు. రెండో రోజు మంగళవారం బోనకల్ తహశీల్దార్ కార్యాలయం ముందు వి.ఓ.ఏల సమ్మె శిబిరం వద్ద కూర్చుని వారికి మద్దతు ప్రకటించారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనం, అర్హులైన వారిని సి.సిలుగా పదోన్నతి కల్పించడం, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్.ఆర్ పాలసీ అమలు చేయడం, ఇరవై లక్షల ఆరోగ్య భీమా కల్పించడం, పని భారం తగ్గించుకోవడానికి ట్యాబ్ ఇచ్చి దానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం, జి.ఓ 58 ను సవరించాలన్న వి.ఓ.ఏల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేసి నిరవధిక సమ్మెను విరమింపజేయాలని కోరారు. మండుటెండలో మండలంలోని వివిధ గ్రామాల వి.ఓ.ఏలు ఐక్యంగా, పట్టుదలతో సమ్మె కొనసాగించడం అభినందనీయమని పల్లా కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వి.ఓ.ఏలు బోయినపల్లి దివ్య, విజయ, ఉష , మీరాబీ, ప్రమీల, రాజకుమారి, కృష్ణవేణమ్మ, ఫర్జానా, రమాదేవి, ప్రసునాంబ, ఖాసిం, నాగరాజు లు పాల్గొన్నారు.

# అమలుకు నోచుకోని ఎన్నికల వాగ్దానాలు

### -తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - సీపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య



నల్లబెల్లి, మే26(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు పూర్తి అమలుకు నోచుకోలేదని సీపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలనీ కోరుతూ సూపరింటెండెంట్ కి సీపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........ 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2500,ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ. 12000,ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12000,నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు రూ..4000, నిరుద్యోగ భృతి, రాజు యువ వికాసం కింద స్వయం ఉపాధి కోసం రుణాలు, ఇల్లి స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు,వికలాంగులకు రూ. 6000,వితంతువులకు, వృద్ధులకు రూ. 4000పింఛన్లు పెంచి ఇస్తామన్నామన్నారని గుర్తు చేశారు.. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న గత ప్రభుత్వం అమలు చేసిన పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని, కొత్తగా అర్హులైన వారికి ఇప్పటివరకు పింఛన్లు ఇవ్వడం లేదని అన్నారు. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా జరిగిన గ్రామ సభలలో అర్హులైన వారు దరఖాస్తులు పెట్టుకోవచ్చని అధికారులు చెప్పినప్పటికీ ఇప్పటివరకు గ్రామాలలో దండోరా వేయించడం దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు తెలియ చెప్పకపోవడం వలన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన చేపట్టామని తెలిపారు. స్థానిక సర్పంచులు అవహాగన కల్పించాలని కోరారు. గ్రామ కార్యదర్శి కనకం సాల్మన్,మండల నాయకులు పరికి కోర్నేలు, మామిండ్ల పెద్ద ఐలయ్య, కనకం సాల్మన్, కోపెల శ్రీకాంత్, కోపెల సరిత,ఉల్లి రావుల శ్రీలత, పూల,కోటపాటి జ్యోతి, త్రికోపెల శారద ,పెరుమాండ్ల శోభ, తాడెం అమూల్య, ఎర్రల మానస,దాసరి శ్రావణ్, కనకం అఖిల, వక్కల కటయ్య, శ్రీపతి లక్ష్మయ్య ,అనంతలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ సీసీ రోడ్డు పనులకు అడ్డంకులు ఏంటి?

భీమదేవరపల్లి మే 26 (విజన్ ఆంధ్ర) భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ నుండి బీసీ కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణ బీటీ రోడ్డు పనులు ఒక కోటి 35 లక్షల వ్యయంతో 2024 25 సంవత్సరంలో రాష్ట్ర బీసీ సంక్షేమ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ బిటి రోడ్డు నిర్మించడానికి రెండు నెలలు క్రితం అధికారులు ప్రారంభించారు మరమ్మతుల పేరుతో కంకర పోసి వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేశారా..? లేక ఏవైనా అడ్డంకులు వచ్చాయా..?" అని బీసీ కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా కాలినడకన వెళ్లే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కంకర రోడ్డుపై వాహనాలు జారిపడే ప్రమాదం కూడా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని బీసీ కాలనీ వాసులు కోరుతున్నారు.

# డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహణ

## – డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహణ:

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం "సామాజిక భాగస్వామ్యం ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్‌పై టీచింగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్"లో భాగంగా, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లో ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై మాస్టర్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, దార్శనిక చొరవతో, కళాశాలలు సాంకేతిక విద్యా కమిషనరేట్ , ఎ. శ్రీదేవసేన, సహకారం మార్గదర్శకత్వంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతోంది అని తెలిపారు.

విద్యార్థులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవగాహన, డిజిటల్ అక్షరాస్యత, కోడింగ్ నైపుణ్యాలు, కంప్యూటేషనల్ థింకింగ్‌ను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు మరియు సాంకేతిక విద్యా సంస్థలను ఒకే సహకార విద్యా పర్యావరణ వ్యవస్థగా ఏకీకృతం చేయడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.

ఈ కార్యక్రమం వినూత్నమైన "అన్న–అక్క మార్గదర్శక నమూనా"ను అనుసరిస్తుంది. దీనిలో భాగంగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, 5వ సెమిస్టర్ డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థి ఇంటర్న్‌లు మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు.

159 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 59 పాలిటెక్నిక్ కళాశాలలు, ఇందులో



పాల్గొంటున్న సంస్థల నుండి మాస్టర్ ట్రైనర్లు, నోడల్ అధికారుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9,000 ప్రభుత్వ పాఠశాలలకు చేరుకుంటుందని అంచనా.

జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, నాయకత్వంలో, జేఎన్‌టీయూహెచ్ చురుకైన సహకారంతో మాస్టర్ ట్రైనర్ల వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఉద్దేశించి ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులను భవిష్యత్ అవకాశాలకు సిద్ధం చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్ మరియు సాంకేతికత ఆధారిత విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అలాగే, ఈ కార్యక్రమ అమలు ప్రక్రియలో సంస్థలు చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు.

జేఎన్‌టీయూహెచ్ నోడల్ అధికారి ప్రొఫెసర్ వి. కామాక్షి ప్రసాద్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి రూపొందించిన విద్యాపరమైన ఫ్రేమ్‌వర్క్, అమలు, నిర్మాణం మరియు శిక్షణా వ్యూహాన్ని వివరించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ బి. మంగు, ప్రొఫెసర్ పి. వి. సుధ కూడా పాల్గొన్నవారిని ఉద్దేశించి ప్రసంగించి, విశ్వవిద్యాలయం, అధ్యాపకుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని సమష్టిగా అమలు చేయడానికి తమ మద్దతును తెలిపారు.

రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ డి. సరిత, ఈ కార్యక్రమం వెనుక ఉన్న దార్శనికతను వివరిస్తూ, సమాజ భాగస్వామ్యం, భవిష్యత్తుకు సిద్ధమైన అభ్యసనం కోసం పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు, సాంకేతిక విద్యా వ్యవస్థలు, అధ్యాపకుల నైపుణ్యం , యువత భాగస్వామ్యాన్ని ఒకే ఉమ్మడి విద్యా వేదికగా ఏకీకృతం చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా ఒక మార్గదర్శకమైన చొరవ తీసుకుందో తెలియజేశారు.

పాలిటెక్నిక్ సంస్థల రాష్ట్ర నోడల్ అధికారి ఎన్. పి. వి. సుస్మిత, జిల్లా స్థాయి అమలు మరియు విద్యార్థుల శిక్షణా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో పాలిటెక్నిక్ కళాశాలల పాత్ర, అధ్యాపకుల భాగస్వామ్యం గురించి వివరించారు.

హైస్కూల్‌లోని ఐదు తరగతులకు సంబంధించిన వివిధ అంశాలపై జరిగిన సమావేశాలను ప్రొఫెసర్ వి. కామాక్షి ప్రసాద్, ప్రొఫెసర్ కె. పి. సుప్రీతి, ప్రొఫెసర్ పి.వి. సుధ, ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి మరియు ప్రొఫెసర్ ఎ. కవిత నిర్వహించారు.

ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, మాస్టర్ ట్రైనర్లు , సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మే 26 : ( విజన్ ఆంధ్ర ): రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము, ఇటిక్యాల లోని కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతోపాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర ఆలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టల విరాళం

వేములవాడ ఆర్ సి మే 26 (విజన్ ఆంధ్ర) వేములవాడ రాజన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు 150 వరిగడ్డి కట్టలను అందజేశారు. ఈ కార్యక్రమం జింక శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ గోశాల నిర్వాహకులు దాతలకు ప్రత్యేక అభివందనలు తెలియజేసి, గోశాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గులుకోట గ్రామానికి చెందిన అరిగెల రవి గౌడ్, పోగుల చంద్రయ్య, అరిగెల శ్రీనివాస్‌లు రాజరాజేశ్వర దేవాలయ గోశాలకు 150 వరిగడ్డి కట్టలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వరి పంట ద్వారా వచ్చే గడ్డిని వృథా చేయకుండా గోశాలలకు అందించడం మంచి నిర్ణయమని, ఇతర రైతులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు.



# కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ మోహన శర్మ వెంటనే తొలిగించాలి

## మహిళా వేదిశిపు చట్టం, కేసు నమోదు చేయాలి.

మహాదేవపూర్ మే 26 (విజన్ ఆంధ్ర ) సరస్వతి అంత్య పుష్కరాలు గోదావరిలో స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులకు వేధింపులకు గురి చేసిన దేవలయ చైర్మన్ మోహన్ శర్మను వెంటనే తొలిగించాలని అతని పై మహిళా వేధింపు చట్టం కేసు నమోదు చేయాలని కుల సంఘాల జయంట్ యాక్షన్ కమిటీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీకా కిరణ్ అధికారులను డిమాండ్ చేసారు. ఈరోజు కాళేశ్వరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. వరంగల్ నుంచి వచ్చిన మహిళ భక్తులను ఏక వచనంగా రావే, పోవే అని భక్తుల మధ్య కించపరచడం శోచనీయమని కిరణ్ వివరించారు. అదే అగ్రకులాలకు చెందిన మహిళలను అణగారిన వర్గాలు వేధిస్తే మీరు ఊరుకుంటారా అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సరస్వతి అంత్య పుష్కరాలను నిర్వహిస్తుండగా మోహన శర్మ లాంటి కీచకుడు దేవస్థానం ప్రతిష్టను అభాసుపాలు చేస్తున్నాడని కిరణ్ పేర్కొన్నారు.ఆలయ దేవస్థానం చైర్మన్ గా ఎస్సీ ఎస్టీలను నియమించాలని కోరారు. లేనియెడల రెండు రోజుల్లో కాళేశ్వరం దేవస్థానం ఈ ఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్,లింగమల్ల సదవాలిరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



# నేడు కాటారంలో రైతు గోస బిజెపి భరోసా

కాటారం, మే 26 (విజన్ ఆంధ్ర) : రైతు గోస బిజెపి భరోసా కార్యక్రమం ఈనెల 27న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో జరుగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రైతు గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా వడ్ల కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని నిలదీయడం జరుగుతుందని ఆయన వివరించారు. కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన వడ్లలో కటింగ్ పేరిట రైతులకు అన్యాయం చేయవద్దని, ఇందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో పలువురు ఎంపీలు , ఎమ్మెల్యేల బృందం బస్సు యాత్ర చేపడుతున్నామని, ఇందులో భాగంగా బుధవారం ఉదయం కాటారం మండలంలోని కొత్తపల్లి లో పర్యటిస్తారని వివరించారు. ఐకెపి వరి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతారని, అనంతరం కాటారం శివారులో గల వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శిస్తారని వివరించారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాగె రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

# పోలీసుల పహారమధ్య అభిప్రాయ సేకరణ

**...రైతులు ప్రభుత్వనికి సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుంది**

**...వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర**

**...భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతుల ఆవేదన**

దోమ ,మే26,(విజన్ ఆంధ్ర): ఇండస్ట్రియల్ పార్కులో భూముల కోల్పోతున్న రైతులు ప్రభుత్వనికి సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర పేర్కొన్నారు. దోమ మండల పరిధిలోని అనంతరెడ్డిపల్లి గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు కోల్పోతున్న రైతులతో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం పోలీస్ పహార మధ్యల ఏర్పాటు చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో ఫామ్ సీ నోటిఫికేషన్ వేసి ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు, భూములకు భూములు ఇస్తారా? నష్టపరిహారం ఇస్తే ఎంత ఇస్తారు? పొల్యూషన్ లేని కంపెనీలు అంటున్నారు అవి ఏవి పెడతారు అని రైతులు అధికారులను నిలదీస్తే వారి నుండి సమాధానం రాక ఎడమొహం పెడమోహం వేశారు. మీ దగ్గర స్పష్టమైన సమాచారం లేనప్పుడు మీరు ఎందుకు వచ్చారని పలువురు రైతులు నిలదీశారు. ప్రతి రైతు నుండి వారి వారి అభిప్రాయాలను సేకరించి ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చిన తర్వాత హామీ ఇస్తామని సమాధానం ఇచ్చారు. ఆ గ్రామంలో ప్రభుత్వ భూమి 96 ఎకరాలు, పట్టా భూమి 209 ఎకరాలు ఇండస్ట్రియల్ పార్కు కేటాయించడం జరిగిందన్నరు. ఈ గ్రామ సభలో పలువురు రైతులు ఇండస్ట్రియల్ పార్కు కు భూములు ఇవ్వడానికి విముక్తత చూపించారు. తాతల జమాలనుండి భూమిని నమ్ముకొని బతుకుతున్నాం మా పరిస్థితి ఏమి కావాలని పలురు రైతుల కన్నీటి పర్వతమయ్యారు. తిమ్మయ్య అనే రైతు ఫార్మా కంపెనీలకు భూములు కోల్పోవడం వలనా నా కుమారునికి పిల్లనివ్వడం లేదు మీరు భూములు కంపెనీలకు లాకుంటే మా పరిస్థితి ఏం కావాలని అధికారులను నిలదీశారు. మా ప్రాణాలు పోయినా సరే కానీ మీకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతు తీవ్ర రావేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మహిపాల్ రెడ్డి, నిర్మల అనే భార్యాభర్తలిద్దరూ మాకు రెండున్నర ఎకరాల భూమి ఉంది ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. మా ఇద్దరి కూతుర్ల కోసం భూమి అమ్మకుండా హైదరాబాద్ వెళ్లి పది సంవత్సరాల నుండి కూలీ పనులు చేసుకుంటా భూమిని కాపాడడం, భూమి అ మ్మి మా ఇద్దరి కూతుర్ల పెళ్లి చేద్దామనుకొని ఒక సంవత్సరం క్రితం గ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నాం ఉన్నటువంటి భూమిని ఇండస్ట్రియల్ పార్కు, రేడియల్ రింగ్ రోడ్ పేరుతో భూములను లాక్కుంటే మీరిచ్చే డబ్బుతో మా కూతుర్ల పెళ్లిళ్లు ఎలా చేయాలని భార్యాభర్తలిద్దరూ కన్నీటిపర్వంతమయ్యా రు. రైతుల ఇచ్చిన అభిప్రాయాలను సేకరించి అధికారులు వెళ్లిపోయారు. అదేవిధంగా ఈనెల 29న బట్ల చందనం జూన్ 3 నా కొండయ్య పల్లి గ్రామాలలో ప్రజాప్రతికరణ కొనసాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోవిందమ్మ, టీజీ ఎ ఐ సి జనరల్ మేనేజర్ శేశగిరి,ప్రతినిధులు , సర్పంచ్ విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు, ఆయా మండలాల ఎస్ఐ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చి రొట్ట ఎరువులతో రైతులకు ఎంతో మేలు

## - పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్

కొడంగల్, మే 26(విజన్ ఆంధ్ర ):పచ్చి రొట్ట ఎరువులతో రైతులకు ఎంతగానో మేలు చేకూరుతుందని పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. కొడంగల్ పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార కేంద్రంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో చైర్మన్ శివకుమార్ రైతులకు పచ్చి రొట్ట ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులకు పంట సాగులో పచ్చి రొట్ట ఎరువులు ఎంతో లాభదాయం కల్గిస్తాయని అన్నారు. రైతులు పచ్చి ఎరువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి శ్రీలత, మండల ఏఓ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై మంత్రి శ్రీధర్‌బాబుకు తాడిచెర్ల సర్పంచ్ వినతి

మల్హర్, మే26 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పరిధిలోని రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారుల సమస్య పై మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి వినతిపత్రం అందజేశారు. పంట పొలాలకు వెళ్లే కోమటికుంట రోడ్డు, ఆర్అండ్ఆర్ సైట్, గోపాల్‌పూర్ రహదారులతో పాటు తదితర గ్రామ సమస్యలను, రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే తాడిచెర్ల ఓసీపీ డేంజర్ జోన్ గృహాల సేకరణకు నిధులు విడుదల చేసినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి నర్సింగరావు, వార్డు సభ్యులు నిరంజన్ రావు, నాయకులు పేరాల మురళీధర్ రావు, బొగ్గెల రామారావు, పడితల ల రవిందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం టెంపుల్ చైర్మన్ మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కాటారం డివిజన్ బారాస నాయకుడు జక్కు శ్రావణ్ డిమాండ్

కాటారం, మే 26 (విజన్ ఆంధ్ర) : మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తికి ఆలయం చైర్మన్ పదవి అవసరమా అని , మహిళల పట్ల దురుసుగా, అహంకారపూరితంగా వ్యవహరించిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మోహన్ శర్మ మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని కాటారం డివిజన్ బారాస నాయకుడు జక్కు శ్రావణ్ డిమాండ్ చేశారు. మంత్రి కుటుంబంలోని మహిళలైతే, కాళేశ్వరం టెంపుల్ చైర్మన్ ఈ విధంగానే ప్రవర్తించేవాడా? అని సూటిగా ప్రశ్నించారు. కాటారం డివిజన్ కేంద్రంలో బారాసా నాయకుడు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ, మహిళా లోకం, అసహ్యించుకునే విధంగా కాళేశ్వరం టెంపుల్ చైర్మన్ ప్రవర్తన ఉందని, వెంటనే పత్రికాముఖంగా సదరు మహిళలను, మహిళ లోకాన్ని గౌరవించి భేషరతుగా క్షమాపణ కోరాలని బీ ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఏ ఆలయం వద్దకైనా సేవ చేసే భాగ్యం కోసం వచ్చే మహిళలు ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ బహుజన వర్గాలే ఉంటారని , వారంతా బహుజనులనే చిన్న చూపుతో, బ్రాహ్మణ అహంకార ధోరణితో, ధార్మికసేవ చేయడానికి వచ్చిన మహిళా భక్తులపై చేతులు వేయడం, లాగడం లాంటి పనులు చేశాడని పత్రికల్లో వచ్చిన కథనాల పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ స్థానంలో ఆయన తల్లిగారో,ఆయన చెల్లో ఆయన కూతురో, రాష్ట్ర మంత్రి గారి కుటుంబ సభ్యులో ఉంటే ఇదే విధంగా ప్రవర్తించేవాడా అని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారని ప్రస్తావించారు. ఈ విషయంపై వెంటనే రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని ఆలయ చైర్మన్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ స్పందించి, మహిళలపై దురుసుగా హీనంగా ప్రవర్తించిన చైర్మన్ ను, ఆ పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కూకట్‌పల్లి అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - ఎమ్మెల్యే మాధవరం వ్యాఖ్యలపై డా. సత్యం శ్రీరంగం తీవ్ర విమర్శలు,
## - ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని హితవు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 26, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. సోమవారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, ఎమ్మెల్యే కృష్ణారావు హద్దులు దాటి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "ఇకనైనా పిచ్చి కూతలు కూయడం ఆపకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మీ తాటాక చప్పుళ్లకు భయపడే రోజులు పోయాయి. కాకి కూతలు మానుకుని ప్రజలకు సేవ చేయడం నేర్చుకోండి" అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు.



ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేయడం సరికాదని, ప్రజలు ఈ విషయాలను గమనించాలని ఆయన కోరారు. "నోటిదురుసు ఉంది కాబట్టి మైక్ దొరికిందని ఏది పడితే అది మాట్లాడడం సరికాదు" అని వ్యాఖ్యానించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది ఎన్నికల కోసం చేసే అభివృద్ధి కాదని, నిరంతరం కొనసాగించే అభివృద్ధి ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్ అని డా. సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పనుల్లో విషాదం

- . ట్రాక్టర్ టైర్ల కింద పడి డ్రైవర్ మృతి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.పది వేలు అందించిన
- - మహబూబ్ అలీ, ఎంపీడీవో, నంగునూరు
- - ప్రమాద విషయం తెలిసిన వెంటనే రాజగోపాలపేట ఎస్సై వివేక్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

-నంగునూరు మండలం

మే 26 విజన్ ఆంధ్ర : సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో ఉపాధి హామీ పథకం పనులలో రహదారి కోసం కూలీలతో ట్రాక్టర్ లో మట్టిని తరలిస్తుండగా ట్రాక్టరు నడుపుతున్న ఉపాధి హామీ కూలీ, డ్రైవర్ రేపాక మహిపాల్ రెడ్డి(43) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. మట్టి నింపేందుకు నిలిపి ఉంచే క్రమంలో ట్రాక్టర్ పల్లం వైపు జారుతుండడంతో చక్రాల కింద రాయి పెట్టేందుకు మహిపాల్ రెడ్డి ప్రయత్నించాడు ఈ క్రమంలో మహిపాల్ రెడ్డి జారి పడ్డాడు. దీంతో ట్రాక్టర్ చక్రాలు మహిపాల్ రెడ్డి మీదుగా



పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన సమయంలో ట్రాలిలో కూలీలు ఉన్నప్పటికీ వారికి ఎలాంటి గాయాలు కాలేదు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంల్లో విషాదం నెలకొంది లికేసు నమోదు.. దర్యాప్తులి

ప్రమాద విషయం తెలిసిన వెంటనే రాజగోపాలపేట ఎస్సై వివేక్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఉపాధి హామీ పనుల్లో భాగంగా తోకల మల్లయ్య వ్యవసాయ బావి వద్ద ఎత్తుగడ్డకు ట్రాక్టర్ ఆపి, ట్రాక్టర్ జారకుండా టైర్ల కింద రాయని పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు రేపాక మహిపాల్ రెడ్డి కింద పడి చనిపోయాడని ఎస్సై వివేక్ తెలిపారు. ట్రాక్టర్ మహిపాల్ రెడ్డి పొట్టపై నుండి వెళ్లడంతో తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడని చెప్పారు. వెంటనే అతనిని 108 అంబులెన్స్ ద్వారా సిద్దిపేట ప్రాంతీయ ఆస్పత్రికి తరలించగా,అక్కడ పరీక్షించిన వైద్యులు మహిపాల్ రెడ్డి అప్పటికే చనిపోయారని ధృవీకరించారని తెలిపారు. మహిపాల్ రెడ్డి భార్య రేపాక కావ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ వివరించారు.

లిబాధిత కుటుంబానికి ప్రభుత్వం అండలి –మహబూబ్ అలీ, ఎంపీడీవో, నంగునూరు బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉ ంటుందని నంగునూరు ఎంపీడీవో మహబూబ్ అలీ పేర్కొన్నారు.

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో భాగంగా పాలమాకులకు చెందిన రేపాక మహిపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందడం విచారకరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ మహబూబ్ అలీ తీవ్ర విచారం వెలిబుచ్చారు. విషయం తెలిసిన వెంటనే పాలమాకులకు వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.పది వేలు అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.రెండు లక్షల ఎక్స్‌గ్రేషియా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ఎఫ్‌బీఎస్) కింద రూ. 20 వేల ఆర్థిక సహాయం, మృతుని భార్యకు వితంతు పింఛన్, రూ.అయిదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు.